# ప్రధాన రహదారుల్లో గుంతలు.. బాబోయ్ గుంతలు

## కంకరతో తేలిన రహదారుల్లో ప్రమాదకర ప్రయాణ ఘంటికలు





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్, మీర్ పేట్, అల్మాస్ గూడ, నాదర్ గూల్, బాలాపూర్, జల్ పల్లి తదితర ప్రాంతాలలో ప్రధాన రహదారుల్లో అక్కడక్కడ గుంతలు, కంకరతో నిండి స్థానికులు, వాహనదారులు నానా ఇబ్బందులు పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. అధ్వానమైన రోడ్లపై ప్రయాణిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు పైపులైన్లు, కేబుళ్ల కోసం తవ్విన రోడ్లను సకాలంలో పునరుద్ధరించకపోవడంతో చాలా చోట్ల దారులు అస్తవ్యస్తంగా మారాయి. ఎక్కడ పడితే అక్కడ గుంతులు పడినా పట్టించుకునే వారు కరువయ్యారు. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిరుజల్లులు కురిస్తే పలు రోడ్లు చెరువును తలపిస్తున్నాయి. అలాంటిది భారీ వర్షం పడిందంటే ఇక సముద్రాన్ని తలపించేలా ఉంటోంది. చిన్నపాటి వర్షం పడితే ఆ గోతుల్లో నీరు చేరి చెరువులా తయారవుతుంది. దీన్ని గుర్తించని డ్రైవర్లు చిన్నచిన్న ప్రమాదాలకు గురవుతున్నారు. రాత్రి వేళల్లో ఈ రోడ్డులో ప్రయాణించడం సాహసమేనని అంటున్నారు. కాగా పలు ప్రాంతాలలో రోడ్లు మరింత నరకంగా మారుతున్నాయి. రోడ్లపై గుంతలు తవ్వడంతో వాహనదారులు, పాదాచారులకు తిప్పలు తప్పడం లేదు. లెక్కలేనన్ని గోతులపై గతిలేక ప్రయాణం సాగిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గోతులు పూడ్చేందుకు వచ్చిన జీహెచ్ఎంసీ సిబ్బంది.. దెబ్బతిన్న రోడ్లపై ప్యాచ్ వర్కుతోనే సరిపెడుతున్నారు. దీంతో భారీ వర్షం పడగానే రోడ్లన్నీ గుంతలుగా మారుతున్నాయి. అల్మాస్ గూడ, మీర్ పేట, బాలాపూర్, జల్ పల్లి తదితర





ప్రాంతాలలో రాత్రి వేళలో ప్రమాదాలు జరిగే అవకాశం వుందని, ప్రాణనష్టం జరుగకముందే చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. రోడ్లు మరింత అద్వానంగా తయారయ్యాయని తెలిపారు. దీనికి తోడు రోడ్లు తవ్వి ఎక్కడికక్కడ వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో రోగాలు వస్తున్నాయని, వర్షం పడగానే చెరువుల్లా తయారవుతున్న రోడ్లు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజ్ వాటర్ గుంతలు ఎక్కడ ఎప్పుడు రోడ్లపై ఏమవుతుందో అర్థం కాదన్నారు. గోతులమయంగా మారిన రోడ్లతో ఇబ్బందులు పడుతున్నమంటూ వాపోతున్నారు. జీహెచ్ఎంసీ గుంతల రోడ్లపై ప్యాచ్‌వర్కు కూడా చేయడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### వామ్మో మీర్ పేట్.. రహదారి మాత్రం దారుణాతి దారుణం

మీర్ పేట్ చౌరస్తా నుంచి జిల్లెల గూడ వచ్చే ప్రధాన రహదారి మధ్యలో రెడ్డి టిఫిన్ సెంటర్ (పాతది), శ్రీ సాయిరాం బేకరీ వద్ద రహదారి విస్తరణ చేయలేదు. రహదారి చిన్నగా ఉంటుంది. పెద్ద పెద్ద గుంతలు పడి వాహనదారులను తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం, రాత్రి అనే తేడా లేకుండా ఎనీ టైం రద్దీగా ఉండి ట్రాఫిక్ జామ్ అవుతుంది. ఇక డెలివరీ అయ్యే వారు ఈ రహదారిలో ప్రయాణిస్తే అక్కడే డెలివరీ కావాల్సిన పరిస్థితి. ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి నెలకొంది. రహదారి మాత్రం దారుణాతి దారుణంగా తయారైంది. ఇక వెన్నునొప్పి నడుము నొప్పి ఉన్నవాళ్లు ఈ రహదారిలో ప్రయాణిస్తే ఏకంగా ఆస్పత్రిలో జాయిన్ అయ్యే పరిస్థితి. అధికారులు అర్థం చేసుకోండి ఎంత సమస్య ఉందో. ఇక జిల్లెలగూడ నుంచి మీర్ పేట వెళ్లే రహదారి మధ్యలో ఎస్.వి.డి లిక్కర్ మార్ట్ వద్ద సాయంత్రం అయితే చాలు రహదారి అనుకొని ద్విచక్ర వాహనాలు పార్క్ చేస్తుంటారు. వర్షం వచ్చిందంటే చాలు ఇక్కడ ఒక చెరువే దర్శనమిస్తుంది . వాహనదారులు, పాదాచారులు ఈ రహదారిలో బిక్కు బిక్కుమంటూ ప్రయాణిస్తుంటారు. ప్రమాదవశాత్తు కింద పడి గాయాల పాలవుతుంటారు. జీహెచ్ఎంసీ అధికారులు ఈ రహదారిపై ప్రత్యేక దృష్టి సారించి రహదారి విస్తరణ, రోడ్డు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని స్థానికులు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు అభివృద్ధికి రూ.38 లక్షలు మంజూరు

## హర్షం వ్యక్తం చేస్తున్న కాలనీవాసులు

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** నాదర్ గూల్ డివిజన్ (పాత 4 వ వార్డు) అల్మాస్ గూడ గ్రామం శ్రీ వేంకటేశ్వర కాలనీ కి సంబంధించి కొత్తగా సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.38 లక్షలు జీహెచ్ఎంసీ సాధారణ నిధులు మంజూరు, టెండర్ ప్రక్రియ పూర్తి కావటడంతో సంబంధిత కాంట్రాక్టర్ త్వరలో పనులు మొదలు పెట్టనున్న నేపథ్యంలో అభివృద్ధి జరిగి రోడ్డు సమస్య తీరుతుందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం కాలనీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసుల తో కలిసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. ఈ నిధులతో రెండు రోడ్లకి సంబంధించి పనులు పూర్తి కాబోతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. కాలనీ అభివృద్ధి కి సహకరించాలని కోరుతూ గత ఫిబ్రవరి నెలలో కాలనీ అధ్యక్షుడు మధు సూదన్ రెడ్డి ఇంకా కొంత మంది సభ్యులతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లా రెడ్డి ఆధ్వర్యంలో
నియోజకవర్గ ఇంచార్జ్ కిచన్నగారి లక్ష్మా రెడ్డిని కలిసి వెంకటేశ్వర కాలనీలో అంతర్గత రోడ్లు పెండింగ్ లో ఉన్నాయని, అద్వాన రోడ్లతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రహదారులకు సంబంధించి తగిన నిధులు విడుదల చేయించటానికి కృషి చేయాలని కోరగా, వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిస్తామని ఈ విషయమై ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లి అభివృద్ధికి తగిన నిధులు మంజూరు చేయిస్తామని కేఎల్ఆర్ హామీ ఇవ్వటం జరిగిందన్నారు. కేఎల్ఆర్ హామీ ఇవ్వటం ఆ



తర్వాత వారం రోజుల్లో శంషాబాద్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు బడంగ్ పేట్ సర్కిల్ అధికారులు కాలనీకి వచ్చి రోడ్లకి సంబంధించి అంచనాలు వేసి సంబంధిత అధికారులకి పంపించటం.. ఆ వెంటనే నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాలనీ అభివృద్ధికి రూ. 38 లక్షల నిధులు కేటాయించటంతో సీఎం రేవంత్ రెడ్డికి, ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబుకి, నియోజకవర్గ ఇంచార్జ్ కేఎల్ఆర్ కి, జోనల్ కమిషనర్ చంద్రకళకి, బడంగ్ పేట్ సర్కిల్ అధికారులకు, స్థానిక బడంగ్ పేట్ సర్కిల్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నవారు మల్లా రెడ్డికి వెంకటేశ్వర కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నవారు మల్లారెడ్డి మాట్లాడుతూ.. సదర్ కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా అభివృద్ధి పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధు సుధన్ రెడ్డి తో పాటు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు దయాకర్ రెడ్డి, రాము నాయక్, శ్రీకాంత్ రెడ్డి, వంశీధర్, జనార్దన్ రెడ్డి, శ్రీనాథ్ చారి, రమేష్ బాబు, రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు.. నీటి నిల్వ ప్రాంతాలను, రద్దీ రహదారులను

# పరిశీలించిన జీహెచ్ఎంసీ, హైడ్రా ట్రాఫిక్ అధికారులు

**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలో నీటి నిల్వ ప్రాంతాలను, రద్దీ రహదారులను జీహెచ్ఎంసీ, హైడ్రా ట్రాఫిక్ అధికారులు పరిశీలించారు. నీటి నిల్వ ప్రాంతాలను, ట్రాఫిక్ రద్దీ ప్రాంతాన్ని గుర్తించారు. బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని 60వ డివిజన్‌లో వర్షపు నీరు నిలిచే ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం డివిజన్ పరిధిలోని ప్రధాన కూడళ్లయిన విశాల్ మార్ట్ పరిసరాలు, చందనం చెరువు, ఎస్ వై ఆర్ కన్వెన్షన్ సమీపంలో రోడ్లపై నీరు నిలిచిపోతున్న పాయింట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుర్తించారు. వర్షాకాలంలో నియోజకవర్గ ప్రజలకు, వాహనదారుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీస్, హైడ్రా అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మాధరి రమేష్ పాల్గొన్నారు.



## మంచినీటి సమస్యను పరిష్కరించండి

### జలమండలి అధికారులకు చింతల రవి కుమార్ గుప్త వినతి



**మన తొలివెలుగు, ఎల్బీనగర్ ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్ పరిధిలో నెలకొన్న తీవ్రమైన మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షులు చింతల రవి కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) నాగరాజు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చింతల రవి కుమార్ మాట్లాడుతూ.. వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగకపోవడం, తక్కువ ప్రెషర్ తో నీరు రావడం, సరఫరా సమయాలు పాటించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు నిత్యావసరమైన తాగునీటి కోసం గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ప్రజల అవసరాల కోసం సరఫరా చేయాల్సిన నీటి ట్యాంకర్లను కొందరు వ్యక్తులు అక్రమంగా విక్రయిస్తున్నారనే ఫిర్యాదులు ప్రజల నుండి వస్తున్నాయని, ప్రజల దాహాన్ని ఆసరాగా చేసుకుని నీటిని వ్యాపారంగా మార్చడం అత్యంత దురదృష్టకరమైన, ఖండనీయమైన విషయమని పేర్కొన్నారు. కావున వనస్థలిపురం డివిజన్ పరిధిలోని అన్ని కాలనీలలో తక్షణమే పరిస్థితిని సమీక్షించి, అవసరమైన ప్రాంతాలకు అదనపు నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంతో పాటు తగిన ఒత్తిడితో నిరంతరాయంగా మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను కోరారు. అలాగే ట్యాంకర్ల ద్వారా నీటిని అక్రమంగా విక్రయిస్తున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొలిశెట్టి సంజయ్ కుమార్, వర్కింగ్ అధ్యక్షులు గోని శ్రీధర్ గౌడ్, ప్రశాంతనగర్ కాలనీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస పురం కాలనీ అధ్యక్షులు దూసరి మధు గౌడ్, ఫేస్2హుడాకాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ రాజ్, ప్రశాంత్ నగర్ ప్రధాన కార్యదర్శి బాబురావు, గడాల రాజ, పి.వి. నరసింహరావు, మిట్ట రామ్మోహన్, శ్రీనివాసరావు, అశోక్, రవికాంత్, ప్రకాష్, విజయ్ కుమార్ తదితర నాయకులు, పార్టీ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీ ప్రముఖులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత అనగొంది కుమార్ ను పరామర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తన నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటారని, తనవాళ్ళు అనుకున్న వాళ్ళందరికీ భరోసాగా నిలుస్తారని చెప్పడంలో సందేహం లేదు. ఆమె ప్రజలతో, ముఖ్యంగా కార్యకర్తలతో, మహిళలతో, కాలనీ వాసులతో మమేకమవుతూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుంటారు. బడంగ్ పేట్ సర్కిల్ నాదర్ గూల్ డివిజన్ పరిధిలోని అల్మాస్ గూడకు చెందిన గత కార్పోరేషన్ 25వ డివిజన్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అనగొంది కుమార్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి రాజీవ్ గృహకల్పలోని కుమార్ నివాసంలో ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఏమీ కాదు.. అధైర్యపడవద్దని ఆరోగ్యం త్వరలోనే కుదుట పడుతుందని అతని భార్య స్వప్న, కుమార్తె దీక్షిత, కుమారులు సందీప్, వరుణ్ లు దిగులు పడద్దని కుమార్ కు ఏమి కాదని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆరోగ్యం విషయంలో దిగులు పడకుండా కుమార్ ధైర్యంగా ఉండాలని, ఆయనకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి రాంరెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, ముత్యాల కృష్ణ, బోయపల్లి శేఖర్ రెడ్డి, అర్కల కామేష్ రెడ్డి, ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, మహిళా నాయకురాలు గీత, బిందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సామ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య ముదిరాజ్ :** మహేశ్వరం నియోజకవర్గం మాజీ సెక్రెటరీ సామ మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను కుటుంబసభ్యుల, స్నేహితుల, శ్రేయోభిలాషుల, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేసి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా వీ. వెంకటరమణ, మహేష్ నవీన్, దీపక్, మొహమ్మద్ బాయ్ తదితరులు పూలు, గజమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని, గౌరవాన్ని చాటి సామ మహేందర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

